RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

తెలంగాణ- ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 3-8-2027 | వెల: రూ.1/-

## బెంగాల్ సీఎం టార్గెట్‌గా ఉగ్రకుట్ర..

- పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారి లక్ష్యంగా ఉగ్రకుట్ర
- పాక్‌కు చెందిన జైషే మహమ్మద్ ఉగ్రవాది హమీమ్ మండల్ అరెస్ట్
- హనీట్రాప్ ద్వారా సమాచారం సేకరించిన ఉగ్రవాది ప్రియురాలు అర్పితా సర్కార్
- ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అల్లర్లు సృష్టించేందుకు పథకం



**న్యూఢిల్లీ,ఆగస్టు02**

పశ్చిమ బెంగాల్‌లో సంచలనం సృష్టించిన భారీ ఉగ్రవాద కుట్రను 'స్పెషల్ టాస్క్ ఫోర్స్' (ఎస్‌టీఎఫ్) అధికారులు భగ్నం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సువేందు అధికారిని లక్ష్యంగా చేసుకోవడంతో పాటు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనల్లో అలజడి సృష్టించేందుకు పథకం పన్నిన ఉగ్రవాదిని అరెస్ట్ చేశారు. పాకిస్థాన్‌కు చెందిన జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్న హమీమ్ మండల్‌ను రెండు రోజుల క్రితం పూర్వ బర్ధవాన్ జిల్లాలో అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌టీఎఫ్ వెల్లడించింది.



## అంగరంగ వైభవంగా జరుగుతున్న లష్కర్ బోనాల జాతర

- ఉజ్జయిని మహంకాళి ఆలయానికి తెల్లవారుజాము నుంచే పోటెత్తిన భక్తులు
- ప్రభుత్వం తరపున తొలి బోనం, పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం

### ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్

**హైదరాబాద్,ఆగస్టు02,**

సికింద్రాబాద్‌లో ప్రసిద్ధి చెందిన లష్కర్ బోనాల జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనం సమర్పించేందుకు ఇవాళ తెలవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. జై మహంకాళి నినాదాలతో సికింద్రాబాద్ వీధులు మార్మోగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు అమ్మవారికి తొలి బోనం, పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాధారణ భక్తుల కోసం మూడు, బోనాలు సమర్పించే మహిళల కోసం రెండు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. వీఐపీల కోసం మరో క్యూలైన్ సిద్ధం చేశారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక కేంద్రాలను కేటాయించగా, సుమారు 1500 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్త్ నిర్వహిస్తున్నారు. ఆదివారం ప్రారంభమైన ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో భాగంగా, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి రేవంత్ రెడ్డి మధ్యాహ్నం ఆలయానికి చేరుకున్నారు. సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. శ్రీ మహంకాళి అమ్మవారికి రేవంత్ రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.
ఆలయ అర్చకులు ముఖ్య మంత్రికి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరి ంచారు.




## ఆదర్శ దంపతులకు 25వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

**అన్వేషనేత్రం హైదరాబాద్ :**

నకిరేకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం -పుష్ప వివాహ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం కుటుంబ సమేతంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్వేషనేత్రం ఎడిటర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్న పత్రికల తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోళ్ళ రమేష్ మాట్లాడుతూనకిరేకలు జనహృదయనేత నేటి సమాజానికి ఆదర్శ దంపతులు ప్రభుత్వ వీప్ ఎమ్మెల్యే వేముల వీరేశం- పుష్ప దంపతులకు 25వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.నకిరేకల్లు నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల ఆశీస్సులు పొందుతున్న ప్రజా నాయకుడు తనదైన శైలిలో అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ప్రజల మనిషి వీరేశం ఇలాంటి పెళ్లి రోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రజల ఆశీస్సులతో ప్రభుత్వ ఉన్నత పదవులు పొందాలని... ఎన్నేళ్ళు గడచిన చెదరని మీ బంధం కలకాలం ఇలానే ఉండాలని కోరుకుంటూ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## హైడ్రాకు వెల్లువెత్తిన ప్రజా మద్దతు

- హైడ్రాకు సంఘీభావం తెలుపుతూ నగరంలో పలు సంక్షేమ సంఘాల ర్యాలీలు
- వరద కట్టడి, చెరువుల పరిరక్షణ చర్యలను స్వాగతించిన నగరవాసులు
- రెండేళ్లలో రూ. 1.50 లక్షల కోట్ల ప్రభుత్వ భూమిని కాపాడిందని ప్రశంసలు





**హైదరాబాద్,ఆగస్టు02,**

హైదరాబాద్ నగరంలో వరద నివారణ, చెరువుల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'హైడ్రా'కు ప్రజా మద్దతు వెల్లువెత్తింది. ప్రభుత్వ నిర్ణయానికి మద్దతుగా, హైడ్రా పనితీరును ప్రశంసిస్తూ నగరంలోని పలు కాలనీల సంక్షేమ సంఘాలు ఆదివారం భారీ ర్యాలీలు నిర్వహించాయి.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అను కూలంగా నినాదాలు చేస్తూ, హైడ్రా కమిషనర్‌కు సంఘీభావం ప్రక టించాయి.

## కేంద్ర సహకారం రాష్ట్ర పురోగతికి ఎంతో దోహదపడుతుంది

- ఏపీకి కేంద్రం నుంచి రూ.4,597 కోట్ల అదనపు పన్నుల వాటా విడుదల
- నిధులు కేటాయించినందుకు ప్రధానికి, ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు
- సాధారణ తేదీ కంటే ముందుగానే నిధులు విడుదల చేయడంపై హర్షం
- ఈ సాయంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతాయని వెల్లడి

**అమరావతి,ఆగస్టు2,**



ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం అదనపు పన్నుల వాటాను విడుదల చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సకాలంలో అందిన ఈ ఆర్థిక చేయూత రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత బలాన్ని ఇస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. సాధారణంగా ప్రతి నెలా 10వ తేదీన కేంద్రం నుంచి రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల అవుతుంది. అయితే, ఈసారి గడువుకు ముందే ఏపీకి అదనంగా రూ.4,597 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ కేటాయింపుపై ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్' వేదికగా స్పందించారు.

## విద్యార్థుల మానసిక ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- ఏపీ, ఆస్ట్రేలియా మధ్య 4 కీలక ఒప్పందాలు
- ఐటీ తిరుపతిలో సోలార్ తయారీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు
- మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన ఫలితంగా కుదిరిన ఎంవోయూలు
- లోకేష్, ఆస్ట్రేలియా మంత్రి జూలియన్ హిల్ సమక్షంలో సంతకాలు



**అమరావతి,ఆగస్టు2,**

ఆంధ్రప్రదేశ్, ఆస్ట్రేలియా మధ్య బంధం మరింత బలపడింది. క్లీన్ ఎనర్జీ, అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాల్లో సహకారాన్ని పెంచుకుంటూ ఇరుపక్షాలు నాలుగు వ్యూహాత్మక ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకున్నాయి. ఉండవల్లిలో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్య, అభివృద్ధి సహాయ మంత్రి జూలియన్ హిల్ హాజరయ్యారు. ఇటీవల మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ పర్యటన సందర్భంగా అక్కడి సంస్థలతో జరిపిన చర్చలు, ఏపీలో పెట్టుబడులకు ఇచ్చిన ఆహ్వానం ఫలితంగానే ఈ ఒప్పందాలు సాకారమయ్యాయి.

## ఇండోనేషియాలో ఘోర అగ్నిప్రమాదం

- ఘటనలో మరో 41 మంది గల్లంతు
- 225 మందిని సురక్షితంగా కాపాడిన సహాయక బృందాలు
- మదురా దీవి సమీపంలో ఘటన
- గల్లంతైన వారి కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలు

**హైదరాబాద్,ఆగస్టు02**

ఇండోనేషియాలో ఘోర పడవ ప్రమాదం సంభవించింది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ ఫెర్రీలో అగ్నిప్రమాదం చోటుచేసుకోవడంతో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 41 మంది గల్లంతయ్యారు. మదురా దీవి సమీపంలో ఆదివారం ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో పడవలో మొత్తం 271 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నట్లు సమాచారం.'కెఎంపీ ముతియారా సెంటోసా-2' అనే



ప్యాసింజర్ ఫెర్రీ ఆదివారం ఉదయం సురబాయలోని తంజుంగ్ పెరాక్ పోర్ట్ నుంచి దక్షిణ సులవేసిలోని మకస్సర్‌కు బయలుదేరింది. మార్గమధ్యలో మదురా దీవి సమీపానికి చేరుకోగానే పడవలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే సురబాయ సెర్చ్, రెస్క్యూ కార్యాలయ అధికారులు, సమీపంలోని ఇతర నౌకల్లోని సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.


## బోరబండలో కారు బీభత్సం..

- హైదరాబాద్ బోరబండలో కారుతో మైనర్ బీభత్సం
- ఏడు బైక్‌లను ఢీకొట్టి, ఇద్దరిపైకి దూసుకెళ్లిన వాహనం
- ప్రమాదంలో వృద్ధుడికి తీవ్ర గాయాలు, కారు కింద నలిగిపోయిన వైనం

**హైదరాబాద్,ఆగస్టు02**

హైదరాబాద్‌లో ఆదివారం ఓ మైనర్ బాలుడు లైసెన్స్ లేకుండా కారు నడిపి బీభత్సం సృష్టించాడు. బోరబండ ప్రాంతంలో మారుతి బాలెనో కారుపై నియంత్రణ కోల్పోయి, మొదట పార్కింగ్ చేసి ఉన్న ఏడు ద్విచక్రవాహనాలను ఢీకొట్టాడు. అనంతరం చర్చికి వెళుతున్న ఇద్దరు సోదరులు ప్రయాణిస్తున్న బైక్‌పైకి కారును దూసుకెళ్లడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి.








**25వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు**

**నకిరేకల్ గడ్డపై ప్రజాసేవకే అంకితభావంతో పనిచేస్తూ, నిబద్ధత, అనురాగం, అన్యోన్యతకు ప్రతీకలుగా నిలిచిన గౌరవ ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు శ్రీ వేముల వీరేశం -- శ్రీమతి పుష్ప గార్లకు 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు.మీ దాంపత్య జీవితం చిరకాలం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని, ప్రజాసేవలో మరెన్నో విజయాలు, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.**

**-- గొళ్ళ రమేష్**
**అన్వేషనేత్రం ఎడిటర్**
**సీనియర్ జర్నలిస్టు చిన్న పత్రికల తెలంగాణ రాష్ట్ర ఊపా అధ్యక్షులు**





సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల మండలం బోడలదిన్నె గ్రామంలో నిర్మించిన తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మెను ధ్వంసం చేయడం పట్ల తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య పట్టణ పార్టీ అధ్యక్షుడు పొనుగోటి జంగారావు ప్రధాన కార్యదర్శి చందమళ్ళ వెంకన్న సందర్శించి పరిశీలన చేసి విచారం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాతే సామాన్య ప్రజానీకానికి రాజకీయ అవగాహన కలిగినారని ఈనాడు ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు యావత్ బారతదేశ స్థాయిలో అమలు పరుస్తున్నారంటే అది ఎన్ టి రామారావు గారి వేసిన పునాది వారి ఆలోచనా విధానం వల్ల నేనని కొన్ని యేండ్ల నుండి టీడీపీ అధికారంలో లేకున్నా ప్రజలకు పార్టీ పై ఉన్న అభిమానం చెక్కు చెదరక పోవడమే అందుకు నిదర్శనమనీ అలాంటి మహానుభావుడు పెట్టిన పార్టీ జెండా దిమ్మెను ధ్వంసం చేయడం సరైన పద్ధతి కాదని దీనిని అరాచక చర్యగా గుర్తించాలనీ గ్రామంలో ప్రశాంత వాతావరణం నకు విరుద్ధ చర్య అని దిమ్మెను ధ్వంసం చేసిన విషయమై పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి తదుపరి చర్యల నిమిత్తం ఉన్నత స్థాయి పోలీసు అధికారులకు మరియు జిల్లా ఎస్ పి సూర్యాపేట గారికి దరఖాస్తు ఇస్తామని నాయకులు ఇంజమూరి వెంకటయ్య పొనుగోటి జంగారావు చందమళ్ళ వెంకన్న పత్రికా ముఖంగా తెలిపారు.

**ఉద్యమ సహచరులకు జై భీమ్ ల తో స్నేహితుల దినోత్సవ శు భాకాంక్షలు..**
**కులం ఒకటి గమ్యం ఒకటి స్నేహం ఒకటి**
**కలిసి పోరాడుదాం కలిసి గెలుద్దాం స్నేహం అంటే పేరు కాదు**
**పోరాటంలో తోడుగా నిలిచే నీడ**
**ప్రేమతో అందరికీ**



**స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు**



**స్నేహితులకు తెలంగాణ ప్రజలందరికి స్నేహితుల దినోత్సవ శు భాకాంక్షలు**
**మీ**
**సిరాజ్ ఖాన్ తెలంగాణ రాష్ట్ర**
**కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి**



వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సిలువేరు శ్రీనివాస్ అన్న గారికి శు భాభినందనలుప్రజాసేవను ధ్యేయంగా తీసుకుని, అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తూ, అందరికీ అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందిన వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీ సిలువేరు శ్రీనివాస్ అన్న గారు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాము.మీ నాయకత్వం, సేవాభావం, అంకితభావం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతూ, సమాజాభివృద్ధికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాము. ప్రజల ఆశీర్వాదంతో రాజకీయ జీవితంలో మరిన్ని విజయాలు సాధించి, రాష్ట్ర స్థాయిలోనూ ఉన్నత బాధ్యతలు చేపట్టి ప్రజలకు విశేష సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము."ప్రజల ప్రేమ, కార్యకర్తల నమ్మకం, సేవే మీ బలం. ఆ బలంతో మీరు రాజకీయ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి, ప్రజాసేవలో చిరస్థాయిగా నిలవాలని హృదయపూర్వక శు భాకాంక్షలు."

**మీ**
**ఆత్మీయ తమ్ముడు**
**జన్ను నర్సయ్య**


## నల్లగొండ నియోజకవర్గం:-



నల్లగొండ మండలం కంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించేందుకు విచ్చేసిన రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారికి గ్రామ పంచాయతీ పాలకవర్గం,గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు..ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి మరింత వేగం చేకూర్చే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు..



## ప్రజా ప్రభుత్వం... అర్హులందరికీ సంక్షేమం..




తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా, వివక్ష లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది.రైతు నుంచి విద్యార్థి వరకు, మహిళ నుంచి వృద్ధుల వరకు ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు చేరేలా అనేక సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, సన్నబియ్యం పంపిణీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతు రుణమాఫీ,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ?500కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ సేవల విస్తరణ,యువతకు ఉపాధి అవకాశాలు,విద్యార్థులకు నాణ్యమైన విద్య వంటి పథకాలతో తెలంగాణ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది.ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తోంది.అభివృద్ధి అందరికీ... సంక్షేమం అర్హులందరికీ... ఇదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...

**నేనావత్ దేవరన్ నాయక్**
**యువ నాయకులు దేవరకొండ**







## నల్లగొండ నియోజకవర్గం:-

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ సాయినగర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు..పనుల నాణ్యత,పురోగతిని సమీక్షించిన మంత్రి,ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందేలా పనులను వేగవంతంగా,నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు..ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు..

# రాంపల్లి మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పాల్గొన్నారు





ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా నేడు రాంపల్లి శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయాన్ని సందర్శించిన బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం బోనాల ఉత్సవాల్లో భక్తులతో కలిసి పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మహోన్నత ఆధ్యాత్మిక వేడుక అని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం భక్తిశ్రద్ధలతో బోనాలను నిర్వహించి అమ్మవారి అనుగ్రహం పొందాలని ఆకాంక్షించారు. జగజ్జనని శ్రీ మహంకాళి అమ్మవారి కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఉండి, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు భూమయ్య యాదవ్, ఆలయ చైర్మన్ ఓం ప్రకాష్ గౌడ్, జీవన్ రెడ్డి, పర్వత్ రెడ్డి స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళా భక్తులు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



**మాటలతో పుట్టి చూపులతో మొదలయ్యేది కాదు స్నేహమంటే మనసులో పుట్టి మట్టిలో కలిసేంత వరకు తోడు ఉండేదే స్నేహం ప్రపంచం మారవచ్చు నిజం మారదు బంధాలు మారవచ్చు ప్రేమ మారదు మనసులు మారవచ్చు మన స్నేహబంధం ఎన్నటికీ మారదు నేస్తం మిత్రులందరికీ స్నేహితుల దినోత్సవ శు భాకాంక్షలు మీ పెదగాని సోమన్న పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**










ఈరోజు స్నేహితుల దినోత్సవం సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక గెస్ట్ హౌస్ లో ఫ్రెండ్షిప్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్నేహితుల వద్ద ఎంతో సంతోషంగా కాసేపు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుసుకోవడం జరిగింది మాటలతో పుట్టి చూపులతో మొదలయ్యేది కాదు స్నేహమంటే మనసులో పుట్టి మట్టిలో కలిసేంత వరకు తోడు ఉండేదే స్నేహం ప్రపంచం మారవచ్చు నిజం మారదు బంధాలు మారవచ్చు ప్రేమ మారదు మనసులు మారవచ్చు మన స్నేహబంధం ఎన్నటికీ మారదు నేస్తం మిత్రులందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు మీ పెదగాని సోమన్న పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



చిన్ననాటి చిట్టి చేతులు కలిసి మొదలైన మన స్నేహం కాలం కరిగిన మనసు దూరం పెరగదు నేస్తమా ఆ రోజులు తిరిగిరావు మన స్నేహం చెరిగిపోదు నీవు నాతోలేవనే దిగులు ఉన్నా కళ్ళు మూసుకొని నిన్ను తలచిన చాలు నా భుజంపై నీ చేయి ఉన్న అనుభూతి కష్టం వచ్చినా కన్నీళ్లు కార్చిన నేనున్నానంటూ నా తోడు నీవైనావు రక్త బంధం లేకున్నా అనురాగంతో అల్లుకున్న స్నేహబంధం మనది మనం ఎక్కడున్నా నీలో నేను నాలో నువ్వు ఎప్పటికీ కలిసి ఉండే స్నేహబంధం మనదేగా నేస్తమా



**మంత్రి పొన్నం ప్రభాకర్ గారి అధికారనివాసంలో బోనాల సంబు రాల విందులో సీఎం రేవంత్ రెడ్డిగారు మరియు సహచర మంత్రుల తో కలిసి విందులో పాల్గొన్న అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు... శ్రీమతి కొండా సురేఖ గారు ఈ కార్యక్రమంలో బీజేపీ ఎంపీ శ్రీ రఘునందన్ రావు గారు కూడా పాల్గొన్నారు.**




# మంత్రి పొన్నం ప్రభాకర్ గారి నివాసంలో "బోనాల పండుగ" కార్యక్రమానికి హాజరైన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారు..!

హైదరాబాద్, ఆగస్టు 2: హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారి నివాసంలో బోనాల పండుగ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి గారి ఆహ్వానం మేరకు దేవరకొండ శాసనసభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు హాజరై ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమం అనంతరం దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలు, నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి గారితో ఎమ్మెల్యే బాలు నాయక్ గారు చర్చించారు.అదేవిధంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ



పొన్నం ప్రభాకర్ గారితో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొని బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ ప్రజలకు "బోనాల పండుగ" శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు కూడా ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా కృషి చేస్తామని తెలిపారు.

# గద్దర్ మూడో వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ





కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గద్దర్ కుమారుడు సూర్యం,రాష్ట్ర కాంగ్రెస్ దళిత విభాగం వైస్ చైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్ ప్రజా యుద్ధనౌక గద్దర్ మూడవ వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పసుపులేటి వీరభాస్కరరావు కళాకారులు గద్దం గిరి, యాదగిరి, బిఎస్పి కృష్ణ, బిక్షు, కార్మికులు తదితరులు పాల్గొని ఆగస్టు 6న రవీంద్ర భారతిలో జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు











Happy Friendship Day
నిజమైన స్నేహితుడంటే మన గతాన్ని అర్థం చేసుకుని
మన బంగారు భవిష్యత్తు కోసం అన్ని విధాలుగా అండగా ఉండేవాడు.
కష్టనష్టాల్లో తోడుగా నిలిచేవాడు..
అలాంటి స్నేహితులను కలిగి ఉన్న అందరికీ
స్నేహితుల దినోత్సవ
శుభాకాంక్షలు
నేనావత్ దేవరన్ నాయక్ యువ నాయకులు


HAPPY 25TH WEDDING ANNIVERSARY DAY
ANNAY AKKA


25 వ
వివాహ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
25th ANNIVERSARY
ఇది మీ ప్రేమ పయనం..
ఇది మీ అనుబంధ గాథ..
ఇకముందు మరిన్ని సంతోషాలతో,
ఆరోగ్యం, ఆనందం, అహ్లాదాలతో
జీవితం మరింత అందంగా
కోనసాగాలని ఆకాంక్షిస్తున్నాను.
మీ దాంపత్య జీవితం
ఇలాగే చిరకాలం
అనురాగంతో నిండిపోవాలని
మనసారా కోరుకుంటూ...
From
MERUGU LINGAIAH
TELANGANA GAZETTED LECTURER'S ASSOCIATION -711
YADADRI BHONGIR DIST PRESIDENT


25th Anniversary
వివాహ రజతోత్సవ శుభాకాంక్షలు
నా దైవసమానులకి
వివాహ రజతోత్సవ శుభాకాంక్షలు
మీ దాంపత్య జీవితం నిండు నూరేళ్లు వర్ధిల్లి,
నిత్యం సుఖసంతోషాలతో సాగిపోవాలని
కోరుకుంటూ...
మీ దేశపాక లతరాజేష్


తండ్రి చూపిన
సేవా మార్గం...
కొడుకు కొనసాగిస్తున్న
ప్రజా ప్రయాణం...
ప్రజల ప్రేమతో ఎదిగిన
గుత్తా సుఖేందర్ రెడ్డి గారు
(GSR)
ప్రజల ఆశీర్వాదంతో
మరింత ముందుకు సాగుతున్న
గుత్తా అమిత్ రెడ్డి గారు
(GAR)
ప్రజా సేవే లక్ష్యం...
ప్రజల విశ్వాసమే బలం...


HAPPY
Friendship
Day
స్నేహితుడు అంటే
మాటల్లో చెప్పలేనంత ప్రేమ...
బాధలో భరోసా ఇచ్చే బంధం...
ప్రతి కష్టంలోనూ వెన్నంటి
నిలిచే ధైర్యం...
ప్రతి స్నేహితుడికి
స్నేహితుల దినోత్సవ
శుభాకాంక్షలు
కొండా సురేఖ
అటవీ, పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు


స్నేహం అనేది మాటల్లో కాదు...
మనసులో ఉండే అనుబంధం...
నిజమైన స్నేహితుడు జీవితాన్ని
మరింత అందంగా మారుస్తాడు.
అంతర్జాతీయ
ఫ్రెండ్షిప్ డే
శుభాకాంక్షలు
స్నేహం అనేది కష్టాల్లో తోడుగా ఉండటం,
సంతోషాల్లో పంచుకోవటం,
ఒకరినొకరు అర్థం చేసుకోవటం.
అందరికీ హృదయపూర్వక
ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు.
HAPPY Friendship DAY
అనుమాండ్ల తిరుపతి రెడ్డి
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ - తొర్రూరు


AAYANSH BHARGAV SEVA TRUST
AB
ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో
అన్న ప్రసాద కార్యక్రమం
ఆకలి కేకల దూరానికి దగ్గరగా... అభాగ్యుల ఆకలికి ఆయుష్షు గా...
HAPPY Wedding ANNIVERSARY
25 YEARS Anniversary celebrations
గౌరవ ప్రభుత్వ విప్,నకిరేకల్ శాసన సభ్యులు
శ్రీ వేముల వీరేశం గారు - శ్రీమతి పుష్ప గార్ల 25 వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా
ఎల్లారెడ్డిగూడెం వార్డు మెంబర్ సూర ఆంజనేయులు గారి చే
అన్నప్రసాద వితరణ కార్యక్రమం
నోట్ : మాకు చెరువుగట్టు పుణ్య క్షేత్రం కి ఎలాంటి సంబంధం లేదు.. మా సంస్థ వేరు దయచేసి గమనించగలరు
ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్ ఇది అభాగ్యుల ఆకలికి ఆయుష్షు...
AAYANSH BHARGAV
SEVA TRUST Reg No. 17/2022
అన్నదాన । రక్తదాన సేవా ట్రస్ట్
దేవుడంటే సాయం
Founder : Murali Bodula Contact : 98481 87186


ప్రజలందరికి
సికింద్రాబాద్
శ్రీ ఉజ్జయిని మహంకాళి
AGUST 2nd
బోనాల
మహోత్సవ శుభాకాంక్షలు
కొండా సురేఖ
అటవీ, పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు


మౌళిక వనరుల పరికల్పనలో
ప్రపంచంతో పోటీ పడుతున్న
తెలంగాణ ప్రస్థానాన్ని ప్రపంచ వేదికపై
సగౌరవంగా చాటేందుకు,
ప్రవాస భారతీయులతో సంభాషణకు
ముఖ్య అతిథిగా హాజరవుతున్న
డిప్యూటీ సీఎం
శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారికి
హృదయపూర్వక
శుభాకాంక్షలు
షేక్ పర్వేజ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు


A.K. Foundation
ఆనందాన్ని పంచేది.. అనుబంధాన్ని పెంచేది...
మానవతా విలువల్ని పంచేది..
మంచితనానికి మార్గదర్శి స్నేహం...
స్నేహితుల దినోత్సవ
శుభాకాంక్షలు
కట్టెబోయిన అనిల్ కుమార్
B.com,MBA,ICWA,LLB
A.K. ఫౌండేషన్ ఛైర్మన్, హైకోర్టు న్యాయవాది
నాగార్జునసాగర్ నియోజకవర్గం


చాయ్‌పే
SIR చర్చ
నాచారం కాంగ్రెస్ కుటుంబ సభ్యులతో
ఓటరు హక్కు, పరిరక్షణ - ప్రజాస్వామ్యం మన బాధ్యత
ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి ఓటు ఎంతో విలువైనది.
SIR (Special Intensive Revision) కార్యక్రమం ద్వారా
ఓటరు జాబితా సవరణ జరుగుతోంది.
మీ పేరు ఓటరు జాబితాలో ఉందా చెక్ చేసుకోండి
సరైన డాక్యుమెంట్లతో అప్డేట్ చేయుంచండి
అందరూ భాగస్వాములు అవ్వండి
మీ ఓటు హక్కును కాపాడుకోండి
ఓటు ఒక హక్కు, మనకు కాదు...
అది మన భవిష్యత్తును నిర్ణయించే శక్తి!
H. R. MOHAN (హెచ్ ఆర్ మోహన్)
అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ



మీకు, మీ కుటుంబ సభ్యులకు
హ్యాపీ
ఫ్రెండ్షిప్ డే
శుభాకాంక్షలు
నిజమైన స్నేహితుడు
జీవితంలో ఒక వరం,
ప్రతి అడుగులో తోడుగా
ఉండే ఆత్మీయతతే
నిజమైన ఆదాయం.
H. R. మోహన్


MLA
JayVeer Anna
People's Leader
ప్రజలే నా బలం... ప్రజలే నా ప్రాణం...
యువనేత
జనసేవకుడు
ప్రజల కోసం నిబద్ధత
నమ్మకం అభివృద్ధి
యువశక్తి మా భవిష్యత్తు
మా గమ్యం ప్రజల సంతోషమే


ప్రతి అడుగు ప్రజల కోసం
ప్రతి నిర్ణయం తెలంగాణ కోసం
ప్రజల కోసం
ప్రగతి కోసం
మన తెలంగాణ కోసం
Happy
Birthday
కాంగ్రెస్ నాయకుడు
మోహమ్మద్ అబ్దుల్ బారి
సేవే లక్ష్యం... ప్రజలే శక్తి... తెలంగాణే గమ్యం...
కలసి నడుద్దాం... తెలంగాణను గెలుద్దాం


Happy
Friendship
Day
మన శ్రేయస్సును మనస్ఫూర్తిగా కోరుకుంటూ,
ప్రతి కష్టంలోనూ అండగా నిలిచే ఆత్మీయ మిత్రులకు
అంతర్జాతీయ
స్నేహితుల దినోత్సవ
శుభాకాంక్షలు
శ్రీ జ్యోతి భీంభరత్
రంగారెడ్డి జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు



ఆపితే
ఆగను
ధైర్యంగా
దూసుకు పోవడమే
తెలుసు గాని
దడిచి
వెనక్కి
తగ్గడం తెలియదు..
అనుకున్నది
సాధిస్తా..
నా పతనాన్ని
కోరుకున్న వారి
అంచనాలను
తారు మారు చేస్తా..!


సృష్టిలో అతి మధురమైనది..
జీవితంలో మనిషి మరువలేనిది.. స్నేహం ఒక్కటే!
అంతర్జాతీయ
స్నేహితుల దినోత్సవం
ఆగస్టు మొదటి ఆదివారం
HAPPY
FRIENDSHIP DAY
All India Mahila Congress
చింతల నిర్మల రెడ్డి MA B.Ed
టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,మహిళా విభాగం Chintala Nirmala Reddy


A.K. Foundation
Aspire - Achieve - Inspire
AK FOUNDATION ఆధ్వర్యంలో
నాగార్జునసాగర్ నియోజకవర్గం
నిరుద్యోగ యువతకు
ICICI Bank బ్యాంకు నందు Relationship Manager
ఉద్యోగావకాశం
Qualification:
BA, BCom, BBA, BSc, MCom & MBA
(Engineering Graduates are not eligible)
Age:
Below 25 Years (MALES Only)
Skills Required:
Local Languages &
Excellent Communication Skills
Job Location:
All Major Cities of
Telangana & Andhra Pradesh
Salary Package:
₹3.12 LPA – ₹3.84 LPA
+ Incentives up to ₹40,000
Round of Interview:
• Application
• Online Test
• NIIT Interview
Training:
After Selection:
15 Days Training in Delhi / Mumbai
Free Accommodation & Food
KATTEBOINA ANIL KUMAR
B.Com, MBA, ICWA, LLB
AK FOUNDATION CHAIRMAN
HIGH COURT ADVOCATE
NAGARJUNASAGAR CONSTITUENCY
Contact:
9000937805
6281159790


Happy
Friendship
Day
ఆనందాన్ని పంచేది.. అనుబంధాన్ని పెంచేది...
మానవతా విలువల్ని పంచేది..
మంచితనానికి మార్గదర్శి స్నేహం...
స్నేహితుల దినోత్సవ
శుభాకాంక్షలు
షేక్ పర్వేజ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు


ప్రజాప్రభుత్వంలో
అర్హులందరికీ సంక్షేమం
సన్న బియ్యం
ఇందిరమ్మ ఇండ్లు
రైతు భరోసా
రైతు రుణమాఫీ
నేనావత్ దేవరన్ నాయక్ యువ నాయకులు


సృష్టిలో అతి మధురమైనది..
జీవితంలో మనిషి మరువలేనిది..
స్నేహం ఒక్కటే!
అంతర్జాతీయ
స్నేహితుల దినోత్సవం
ఆగస్టు మొదటి ఆదివారం
KAVALI CHANDRAIAH
SC Cell Chairman Medchal - Malkajgiri Dist.


హృదయపూర్వక
కృతజ్ఞతలు
శ్రీ ముదిగొండ యాదయ్య గారు
(తండ్రి: శ్రీ కృష్ణయ్య గారు)
ఫకీర్‌పురం గ్రామం
మునుగోడు నియోజకవర్గం,
నాంపల్లి మండలం,
ఫకీర్‌పురం గ్రామానికి చెందిన
శ్రీ ముదిగొండ యాదయ్య గారు
(తండ్రి: శ్రీ కృష్ణయ్య గారు)
తీవ్రమైన బహుళ అవయవాల
(Multiple Organ)
సమస్యలతో ప్రాణాపాయ స్థితిలో
బాధపడుతున్నారు.
ఈ క్లిష్ట సమయంలో మునుగోడు శాసనసభ్యులు
శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు
మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి
రూ.18,00,000/- (పదెనిమిది లక్షలు) ఆర్థిక సహాయాన్ని అందించి,
స్వయంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అపోలో ఆసుపత్రిలో
చికిత్స అందేలా చేశారు.
ఆర్థిక సహాయం
₹18,00,000/-
(పదెనిమిది లక్షలు)
వైద్యుల సమర్థవంతమైన చికిత్సతో పాటు
ఎమ్మెల్యే గారి అండదండల వల్ల
శ్రీ యాదయ్య గారు ప్రస్తుతం కోలుకుని
ఆరోగ్యంగా ఉన్నారు.
Apollo HOSPITALS
అపోలో ఆసుపత్రి, హైదరాబాద్
ఈ అమూల్యమైన సహాయం అందించిన
శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి
మా కుటుంబ సభ్యుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు
తెలియజేస్తున్నాము.
"ఆపదలో అండగా నిలిచి, ఒక ప్రాణాన్ని కాపాడిన
మీ సేవా భావం చిరస్మరణీయం. మీకు మా కుటుంబం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంది."
ఫకీర్‌పురం గ్రామం, నాంపల్లి మండలం,
మునుగోడు నియోజకవర్గం, తెలంగాణ.


Happy
Friendship
Day
మన శ్రేయస్సును మనస్ఫూర్తిగా కోరుకుంటూ,
ప్రతి కష్టంలోనూ అండగా నిలిచే ఆత్మీయ మిత్రులకు
అంతర్జాతీయ
స్నేహితుల దినోత్సవ
శుభాకాంక్షలు
శ్రీ జ్యోతి భీంభరత్
రంగారెడ్డి జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు

# లష్కర్ బోనాలు ప్రారంభం.. మహంకాళి ఆలయానికి పోటెత్తిన భక్తులు.. పలు మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు



**సికింద్రాబాద్‌లో అంగరంగ వైభవంగా ప్రారంభమైన లష్కర్ బోనాలు**

**ఉజ్జయిని మహాంకాళి ఆలయానికి తెల్లవారుజాము నుంచే పోటెత్తిన భక్తులు**

**ప్రభుత్వం తరఫున తొలి బోనం, పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం**

**భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు.. 1500 మందితో భారీ బందోబస్తు**

**బోనాల జాతర సందర్భంగా 4వ తేదీ వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలు**

**హైదరాబాద్,ఆగస్టు02**

సికింద్రాబాద్‌లో ప్రసిద్ధి చెందిన లష్కర్ బోనాల జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనం సమర్పించేందుకు ఇవాళ తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. జై మహంకాళి నినాదాలతో సికింద్రాబాద్ వీధులు మార్మోగాయి.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున దేవాదాయ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు అమ్మవారికి తొలి బోనం, పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అధికారులు పటిష్ఠమైన ఏర్పాట్లు చేశారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాధారణ భక్తుల కోసం మూడు, బోనాలు సమర్పించే మహిళల కోసం రెండు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. వీఐపీల కోసం మరో క్యూలైన్ సిద్ధం చేశారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక కేంద్రాలను కేటాయించగా, సుమారు 1500 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.జాతరలో భాగంగా ఆదివారం అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పిస్తుండగా, సోమవారం ఉదయం భవిష్యవాణి వినిపించే రంగం కార్యక్రమం జరగనుంది. ఆ తర్వాత ఏనుగు అంబారీపై అమ్మవారి ఘటాల ఊరేగింపుతో ఉత్సవాలు ముగుస్తాయి.

**పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు**

లష్కర్ బోనాల జాతర నేపథ్యంలో సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ నెల 4వ తేదీ ఉదయం వరకు ఆలయం చుట్టూ రెండు కిలోమీటర్ల పరిధిలో ట్రాఫిక్ మళ్లింపులు అమలులో ఉంటాయని ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ తెలిపారు. జాతర ముగిసే వరకు పొగాకుబజార్, సుభాష్ రోడ్, జనరల్ బజార్ నుంచి మహంకాళి ఆలయానికి వెళ్లే దారులను మూసివేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కర్బాలా క్రాస్‌రోడ్స్ వద్ద వాహనాలను రాణిగంజ్ వైపు మళ్లిస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు రాణిగంజ్ క్రాస్‌రోడ్స్ నుంచి మినిస్టర్ రోడ్డు, గోపాలపురం లైన్ మీదుగా ప్రయాణించాలని అధికారులు సూచించారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రజా ఉద్యమంగా నిర్వహిద్దాం: మంత్రి సీతక్క

**ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రజా ఉద్యమంగా నిర్వహిద్దామని తెలంగాణ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.**

**హైదరాబాద్, ఆగస్టు 2**

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ప్రజా ఉద్యమంగా నిర్వహిద్దామని తెలంగాణ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 'తల్లి పాలే శిశువుకు తొలి హక్కు.. తొలి టీకా' అని తెలిపారు.(ఆదివారం) హైదరాబాద్ వేదికగా మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు.

**బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వాలి..**

బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వాలని మంత్రి పేర్కొన్నారు. మొదటి 6 నెలలు కేవలం ఈ పాలే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలపై అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ పాలపై ఉన్న అపోహలను తొలగిద్దామని తెలిపారు. ఆరోగ్యవంతమైన చిన్నారులే ఆరోగ్య తెలంగాణకు పునాది అని ఉద్ఘాటించారు. ప్రతి ఇంటికి 'తల్లి పాలే తొలి టీకా' సందేశం తీసుకెళ్లాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యంపై సమాజమంతా బాధ్యత తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు.



# హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సవాల్

**సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్!**

**హైడ్రా అధికారాలపై తేల్చుకోనున్న సర్కారు**

**చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూముల పరిరక్షణపై హైడ్రా వాదనలు?**

**సుప్రీం తీర్పుతో హైడ్రా అధికారాలపై స్పష్టత!**

**హైదరాబాద్, ఆగస్టు 2**




హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలు, చెరువులు, నాలాలు, ప్రభు త్వ భూముల ఆక్రమణల తొలగింపును అత్యంత ప్రతిష్ఠాత్మక కార్యక్రమంగా చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు మరో కీల క న్యాయపోరాటానికి సిద్ధమవుతోంది. హైడ్రా అధికారాలపై హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే తీర్పు పూర్తి కాపీని న్యాయశాఖ, అడ్వకేట్ జనరల్ కార్యాలయం క్షుణ్ణంగా పరిశీలిస్తున్న ట్లు సమాచారం.తీర్పులోని చట్టపరమైన అంశాలపై సీనియర్ న్యాయ నిపు ణులతో చర్చించిన అనంతరం స్పెషల్ లీవ్ పిటిషన్(ఎస్ఎల్‌పీ) దాఖలు చేయనున్నట్లు అధికార వర్గాలు చెపుతు న్నాయి. హైడ్రా ఏర్పాటైనప్పటి నుంచి హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వం దూకుడుగా వ్యవహరించింది.చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లు, నాలాలు, ప్రభుత్వ భూముల్లో నిర్మించిన భవనాలను గుర్తించి భారీ ఎత్తున కూల్చివేతలు చేపట్టింది. సామా న్యుల ఇళ్లతో పాటు రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, ప్రముఖులకు చెందిన నిర్మాణాలపై కూడా చర్యలు తీసుకోవడంతో హైడ్రా దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ప్రభుత్వం దీనిని 'హైదరాబాద్‌ను భవిష్యత్ వరదల విపత్తుల నుంచి రక్షించే కార్యక్రమం'గా అభివర్ణిస్తే, ప్రతిపక్షాలు మాత్రం 'బుల్డోజర్ పరిపాలన'గా విమర్శించాయి.ఈ నేపథ్యంలో హైడ్రా చర్యలను సవాల్ చేస్తూ పలువురు బాధితులు హైకోర్టును ఆశ్రయిం చారు. నోటీసులు ఇవ్వకుండా, తమ వాదన వినకుండా కూల్చివేతలు చేపడుతున్నారని, హైడ్రాకు స్వతంత్రంగా అలాంటి అధికారాలు లేవని, చట్టబద్ధ ప్రక్రియలు పాటించడం లేదని పిటిషన్లలో పేర్కొన్నారు. ఈ అంశాలపై విచా రణ జరిపిన హైకోర్టు కొన్ని కీలక వ్యాఖ్య లు చేయడంతో ప్రభుత్వం ఇప్పుడు సుప్రీంకోర్టు తలుపుతట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

**'హైడ్రా'పై ప్రభుత్వం వాదన**

ప్రభుత్వం ప్రధానంగా మూడు అం శాలను సుప్రీంకోర్టు ముందుంచే అవకాశం ఉంది. హైడ్రా అనేది కొత్తగా చట్ట విరుద్ధంగా ఏర్పాటు చేసిన సంస్థ కాదని, ఇప్పటికే రెవెన్యూ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, ఇరిగేషన్, పోలీసు తదితర శాఖ లకు ఉన్న అధికారాలను సమన్వయం చేసే ప్రత్యేక వ్యవస్థ మాత్రమేనని ప్రభుత్వం వాదించే అవకాశం ఉంది. దీంతోపాటు చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణల వల్ల ప్రతి వర్షాకాలంలో హైదరాబాద్ తీవ్ర జలమయమవు తోందని, నగర ప్రణాళిక పూర్తిగా దెబ్బతింటోందని, ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షిం చడం ప్రభుత్వ రాజ్యాంగబద్ధ బాధ్యత అని స్పష్టం చేయనున్నట్టు తెలుస్తోంది.పర్యావరణ పరిరక్షణ, ప్రజా వనరుల సంరక్షణ, నగర భద్రత వంటి అంశాలు వ్యక్తిగత ప్ర యోజనాల కంటే ముఖ్యమైనవని, అందుకే వేగవంతమైన చర్యల కోసం హైడ్రా అవసరమైందని ప్రభుత్వం వివరించే అవకాశ ముంది. హైకోర్టు తీర్పు ప్రభావం కేవలం హైడ్రాపై మాత్రమే కాదు. భవిష్యత్తులో ప్ర భుత్వం ఏర్పాటు చేసే ప్రత్యేక అమలు సం స్థల అధికారాలపై కూడా ఈ తీర్పు ప్రభా వం చూపే అవకాశం ఉంది. ప్రభుత్వ సంస్థలకు ఎంత అధికారం ఉంటుంది? ప్రజల ఆస్తి హక్కులు ఎంతవరకు రక్షించాలి?నోటీసులు, విచారణ, అప్పీల్ వంటి సహజ న్యాయ సూత్రాలు తప్పనిసరా? వంటి ప్రశ్నలకు ఈ కేసు కేంద్ర బిందువుగా మారింది. అక్రమ నిర్మాణాలను తొలగించే అధికారంపై ఎలాంటి సందేహం లేకపోయినా, ఆ అధికారాన్ని వినియోగించే విధానం మా త్రం పూర్తిగా చట్టబద్ధంగా ఉండాలని కోర్టు లు పదేపదే చెపుతున్నాయి. అందుకే హైకోర్టు చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఎలాం టి దృక్పథాన్ని అవలంబిస్తుందన్నది దేశవ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది.

**రాజకీయంగానూ కీలకమే!**

హైడ్రా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాల్లో ఒకటిగా నిలిచింది. రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ అధికారంలోకి వ చ్చిన తర్వాత 'అక్రమ నిర్మాణాలపై రాజీ లేదు' అనే సందేశాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లింది. అయితే ఇదే అంశంపై హైకోర్టు తీర్పు రావడం, ఇప్పుడు సుప్రీంకోర్టులో ప్రభుత్వం న్యాయపోరాటానికి సిద్ధమవడం రాజకీయంగా కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. సుప్రీంకోర్టు ప్రభుత్వం వాదనల ను సమర్థిస్తే హైడ్రాకు మరింత చట్టపరమైన బలం లభించే అవకాశం ఉంది.మరోవైపు హైకోర్టు తీర్పును సమర్థిస్తే ప్రభుత్వం హైడ్రా పని విధానంలో మార్పులు చేయాల్సి రావచ్చు. అవసరమైతే హైడ్రాకు ప్రత్యేక చ ట్టాన్ని తీసుకురావాల్సిన పరిస్థితి కూడా తలెత్తవచ్చని న్యాయవర్గాలు భావిస్తున్నాయి. సుప్రీంకోర్టు తీర్పు హైడ్రా భవిష్యత్తును మాత్రమే నిర్ణయించదు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా అక్రమ నిర్మాణాల తొలగింపునకు ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక సంస్థల అధికారాలపై ఒక న్యాయపరమైన ప్రమాణాన్ని నిర్దేశించే అవకాశం ఉంది.అలాగే ప్రభుత్వ పరిపాలనా అధికారాలు, పర్యావరణ పరిరక్షణ, పట్టణాభివృద్ధి, పౌరుల హ క్కుల మధ్య సమతుల్యత ఎలా ఉండాలనే అంశంపై కూడా ఈ తీర్పు మార్గదర్శకంగా నిలవొచ్చు. మొత్తంగా హైడ్రాపై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడం సాధారణ అప్పీల్ మాత్రమే కాదు. ఇది ప్రభుత్వ పరిపాలనా విధానంతో పాటు ప్రభుత్వ అధికా రాల పరిధి వంటి అనేక కీలక అంశాలపై సుప్రీంకోర్టు తీర్పు కోసం ఎదురుచూస్తున్న న్యాయపోరాటంగా మారుతోంది.

# వాడ వాడలా జాతర..

**భక్తజన సంద్రంగా ఉజ్జయిని మహంకాళి ఆలయం**

**పెద్దఎత్తున బోనాలు సమర్పించిన భక్తులు**

**పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి**

**అమ్మవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి బండి, రాష్ట్ర మంత్రులు, మాజీమంత్రి కేటీఆర్**

**సికింద్రాబాద్, ఆగస్టు 2**



లష్కర్ బోనాల మహోత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. వాడ వాడలా భక్తులు బోనాల ఊరేగింపు నిర్వహించారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర నలుమూల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్కతో కలిసి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించారు.అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అంతకుముందు ఉదయం మంత్రి పొన్నం ప్రభా కర్ కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారికి బంగారు బోనంతో పాటు ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలను సమర్పించారు. అలాగే కేంద్రమంత్రి బండి సంజయ్ అమ్మ వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్టు పేర్కొన్నారు.మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ ఈటల రాజేందర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, డాక్టర్ కే లక్ష్మణ్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పీసీసీ వైస్ ప్రెసిడెంట్ కోట నీలిమ, ప్రభుత్వ సలహాదారులు హనుమంతరావు, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తలసాని, నవీన్ యాదవ్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, కాలేరు వెంకటేష్, మల్లారెడ్డి, ముఠా గోపాల్, సీపీ సజ్జనార్, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా అమ్మవారిని దర్శించుకున్నారు.

**నేడు రంగం**

ఆలయం వద్ద సోమవారం ఉదయం 8 గంటలకు అత్యంత విశిష్టమైన రంగం కార్యక్రమం నిర్వహించనున్నారు. భవిష్యవాణిని తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలిరానున్నారు.

**ఏర్పాట్లపై భక్తుల అసంతృప్తి**

లష్కర్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఏర్పాట్లపై భక్తులు, జోగిని శ్యామల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వీఐపీల తాకిడి పెరగడంతో సామాన్య భక్తులు క్యూ లైన్లలో రోడ్డుపైనే గంటల తరబడి బోనం ఎత్తుకుని నిలబడాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. మధ్యా హ్నం అమ్మవారిని దర్శించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్నట్లు ప్రకటించడంతో ఆయన రాకకు అరగంట ముందు నుంచి భక్తుల దర్శనాన్ని నిలిపివేశారు.దీంతో బోనం ఎత్తుకుని క్యూలో ఉన్న వారు నీరసించిపోయి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉజ్జయిని మహంకాళి ఆలయానికి ఏడాది కొత్తగా 14 మంది సభ్యులతో కూడిన కొత్త పాలకమండలిని ప్రభుత్వం నియమించింది. వీరే కాకుండా మరో ముగ్గురు సభ్యులను రెండు రోజుల క్రితం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ ఉత్సవాలు సజావుగా సాగేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించాల్సిన కమిటీ సభ్యులు భక్తులకు సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఆలయ ప్రాంగణంలో భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వారికి సహకరించినందుకు కనీసం ఒక్క సభ్యుడు కూడా కనిపించిన దాఖలాలు లేవని అంటున్నారు. కమిటీ సభ్యులంతా భుజాలపై కండువాలు, మెడలో ఐడీ కార్డులు వేసుకొని తమ నాయకులు వచ్చినప్పుడు వారి వెంట తిరగడం తప్ప వారి చేసింది ఏమీ లేదని, పలువురు భక్తులు బహిరంగంగానే ఆరోపించారు. కమిటీ సభ్యులు తమ కుటుంబ సభ్యులను, తమకు తెలిసిన వారిని నేరుగా తీసుకెళ్లి అమ్మవారిని దర్శనం చే యించేందుకు చొరవ చూపారే తప్ప సాధారణ భక్తులను పట్టించుకో లేదని శివశక్తులు, జోగినులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నా ఇన్‌స్టా నా ఇష్టం!


హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్‌కు లవ్ బ్రేకప్ అయిందంటూ ఇటీవల సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. ఆ తర్వాత ఆమె చేస్తున్న ఇన్‌స్టా పోస్టులు కూడా వైరల్‌గా మారాయి. ఇదిలావుండగా, అనుపమ తాజాగా హైదరాబాద్‌లో నిర్వహించిన 'క్రేజీ కల్యాణం' మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మీడియా నుంచి తనకు ఎదురైన ఓ ప్రశ్నకు సమాధానంగా తన ఇన్‌స్టా పోస్టులపై స్పందించింది అనుపమ పరమేశ్వరన్. 'మీ గతం గురించి సోషల్ మీడియాలో పోస్టులు చేయడం అవసరమా?' అంటూ ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా.. తాను ఓ కష్టమైన సంవత్సరాన్ని గడిపానని, ఇప్పుడు చాలా మంచి స్థితిలో ఉన్నానంటూ తనదైన శైలిలో స్పందించింది."అది నా సోషల్ మీడియా. ఏది పోస్ట్ చేయాలో చేయకూడదో నేను నిర్ణయించుకుంటా. నేను ఏమైనా పోస్ట్ చేసుకుంటా. దాని గురించి అడిగే రైట్ ఎవరికీ లేదు. నా గురించి ఎవరికి ఏం తెలుసు. నేను ఒక కష్టమైన సంవత్సరాన్ని గడిపా. కానీ ఇప్పుడు చాలా మంచి స్థితిలో ఉన్నా. నేను ఈ స్థితికి ఇంకొంచెం ముందుగానే చేరుకుని ఉంటే బాగుండేదని మాత్రమే కోరుకుంటున్నా" అని తెలిపింది అనుపమ. కోలీవుడ్ హీరో ధ్రువ్ విక్రమ్‌తో అనుపమ ప్రేమలో ఉందంటూ కొంతకాలంగా ప్రచారం జరిగింది. 'బైసన్' మూవీ చేస్తున్న టైమ్‌లో వీరిద్దరి మధ్య ప్రేమ చిగురించిందనే రూమర్స్ వినిపించాయి. 'నాకు ఫ్రీడమ్ వచ్చింది. కొన్నిసార్లు మనశ్శాంతి పొందాలంటే మీరు నిస్సహాయమైన మార్గాలు వదిలేయాల్సిందే.ఈ రోజు నుంచి నా గొంతు, నా లైఫ్ నేనే ఎంచుకుంటా. ఇకపై అనుమతులు అక్కర్లేదు. భయం లేదు. నాది అని మర్చిపోయిన జీవితంలో ప్రేమలో పడుతున్నా. ఇది స్వేచ్ఛకు స్వాగతం, నా జీవితానికి స్వాగతం' అంటూ అనుపమ ఇన్‌స్టా పోస్టు రాయడం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయం గురించే మీడియా అడగ్గా.. తాజాగా అనుపమ తనదైన శైలితో స్పందిస్తూ ఎవరి ఇన్‌స్టా వారి ఇష్టం అని చెప్పకనే చెప్పింది. ఇక 'క్రేజీ కల్యాణం' విషయానికొస్తే.. ఇదొక విలేజ్ కామెడీ ఎంటర్‌టైనర్. దర్శకుడు బద్రప్ప గాజుల తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో అఖిల్ రాజ్, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, నరేశ్ వీకే కీలకపాత్రలు పోషిస్తున్నారు.



## త్వరలో పెళ్లి పీటలెక్కనున్న పూజా హెగ్డే?

టాలీవుడ్ స్టార్ హీరోయిన్, బుట్టబొమ్మ పూజా హెగ్డే మరోసారి వార్తల్లో నిలిచారు. అయితే ఈసారి కొత్త సినిమా లేదా గ్లామరస్ ఫోటోషూట్ వల్ల కాదు, తన పెళ్లి వార్తలతో ఆమె సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. త్వరలోనే పూజా హెగ్డే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారంటూ సినీ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. ఆమె కెరీర్ పరంగా కాస్త నెమ్మదించిన ఈ తరుణంలో ఈ వార్తలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.తాజా సమాచారం ప్రకారం, ఇది ప్రేమ వివాహం కాదని, కుటుంబ సభ్యులు చూసిన సంబంధానికే పూజా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలుస్తోంది. అయితే ఆమె చేసుకోబోయే వరుడు సినీ పరిశ్రమకు చెందిన వారా లేక వ్యాపారవేత్తా అనే దానిపై ఎలాంటి స్పష్టత లేదు.





## జీరో సైజ్ ఉంటేనే హీరోయిన్లా?.. నటి అంజలి ఆనంద్

"రాకీ ఔర్ రాణి కీ ప్రేమ్ కహానీ" చిత్రంతో గుర్తింపు పొందిన నటి అంజలి ఆనంద్.. బాలీవుడ్‌లో నటీమణులు ఎదుర్కొంటున్న బాడీ షేమింగ్, ఆన్‌లైన్ ట్రోలింగ్‌పై గళమెత్తారు. ప్రస్తుతం ధమాల్ 4 సినిమాలో నటించిన ఆమె చిత్ర పరిశ్రమలో అందానికి ఉన్న సంకుచిత నిర్వచనాలను సూటిగా నిలదీశారు."బాలీవుడ్‌లో గ్లామర్ అంటే కేవలం 'జీరో సైజ్' శరీరాకృతి మాత్రమేనా? ఒక నటి ప్రతిభను కాకుండా, ఆమె రూపాన్ని బట్టి భవిష్యత్తును ఎందుకు అంచనా వేస్తున్నారు?" అని అంజలి ప్రశ్నించారు. తన నటన, కష్టం కంటే తన బరువు గురించే సమాజం ఎక్కువగా చర్చించడం బాధాకరమని, అయితే అటువంటి విమర్శలకు కుంగిపోకుండా తన ప్రతిభతోనే సమాధానం చెబుతానని ఆమె స్పష్టం చేశారు. తన పోరాటం కేవలం తన కోసమే కాదని, ఇటువంటి వివక్షను ఎదుర్కొంటున్న ప్రతి అమ్మాయి కోసమని ఆమె పేర్కొన్నారు.సంప్రదాయ కథానాయికల రూపానికి భిన్నంగా ఉండే నటీమణులకు బాలీవుడ్‌లో ఇప్పటికీ ఆశించిన స్థాయిలో పాత్రలు లభించడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నటీమణుల బాహ్య రూపాన్ని కాకుండా, వారి నైపుణ్యాలను, భావోద్వేగాలను వాడుకునేలా రచయితలు, దర్శకులు పాత్రలను సృష్టించాలని ఆమె కోరారు. 'ధమాల్ 4'లో తన పాత్ర, తాను వ్యక్తిగతంగా వ్యతిరేకించే అంశానికి సంబంధించి ఉండటంతో, దానిని అంగీకరించే ముందు కొంత మానసిక సంఘర్షణకు లోనైనట్లు ఆమె వెల్లడించారు.'ధమాల్ 4' ట్రైలర్ విడుదలైన తర్వాత ఎదురైన ట్రోలింగ్‌ను తాము ముందే ఊహించామని, దానికి మానసికంగా సిద్ధమయ్యామని అంజలి తెలిపారు. ట్రోల్స్‌ను పట్టించుకోకపోవడమే సరైన సమాధానమని, విమర్శలను ఎదుర్కోవడానికి తనకు ఎవరి ఓదార్పు అవసరం లేదని ఆమె ధీమా వ్యక్తం చేశారు. బరువు, రంగు, దుస్తుల ఆధారంగా మనుషులను అంచనా వేయడం అనేది సమాజంలో వేళ్లూనుకున్న ఒక రుగ్మత అని, ఒక కళాకారిణిగా తన వృత్తి ద్వారా ఈ ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావడానికి నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటానని ఆమె స్పష్టం చేశారు

## దేవి శ్రీ హీరోగా 'ఎల్లమ్మ'.. కిర్రాక్ పుట్టించే ఫస్ట్ లుక్ వచ్చేసింది!

ప్రముఖ సంగీత దర్శకుడు, రాక్?స్టార్ దేవి శ్రీ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు అదిరిపోయే సర్‌ప్రైజ్ అందింది. ఆయన కథానాయకుడిగా వెండితెరకు పరిచయం అవుతున్న 'ఎల్లమ్మ' చిత్రం నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో దేవి శ్రీ ప్రసాద్ 'పర్షి' అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తున్నారు. ఈ లుక్ విడుదలైన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.విడుదలైన పోస్టర్‌లో దేవి శ్రీ ప్రసాద్ రెట్రో రగ్డ్ లుక్‌లో, పల్లెటూరి యువకుడిగా ఎంతో సహజంగా కనిపిస్తున్నారు. ఆయన పాత్ర పేరు 'పర్షి' అని ప్రకటిస్తూ, "మీరు గుర్తుంచుకునే పేరు,




మీరు ఎప్పటికీ మరచిపోలేని ప్రయాణం" అనే క్యాప్షన్‌ను జోడించారు. దీన్నిబట్టి ఈ సినిమా మట్టితో ముడిపడిన ఒక బలమైన కథతో రాబోతోందని అర్థమవుతోంది. 'బలగం' వంటి జాతీయ అవార్డు పొందిన చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన వేణు యెల్దండి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండటంతో అంచనాలు తా ా ంా న్ా ధ ం ు ు క ి చేరాయి.టాలీవుడ్‌లో అగ్ర నిర్మాణ సంస్థగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.

## దుల్కర్ సల్మాన్, పూజా హెగ్డే 'శ్రీ శ్రీ'... ఫారెన్ షెడ్యూల్ పూర్తి

పాన్ ఇండియా స్టార్ దుల్కర్ సల్మాన్, స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే తొలిసారి కలిసి నటిస్తున్న చిత్రం 'శ్రీ శ్రీ'. ఈ సినిమాకు సంబంధించి ఓ కీలకమైన అప్‌డేట్‌ను చిత్రబృందం పంచుకుంది. సినిమాకు సంబంధించిన కీలకమైన విదేశీ షెడ్యూల్ తాజాగా పూర్తయినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. దీంతో సినిమా చిత్రీకరణ దాదాపు చివరి దశకు చేరుకున్నట్లయింది. త్వరలోనే పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగవంతం చేసి, ఈ ఏడాదిలోనే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు."లవ్ విల్ స్పార్క్ ఎగైన్" అనే ట్యాగ్‌లైన్‌తో



తెరకెక్కుతున్న ఈ చిత్రానికి రవి నేలకూడిటి దర్శకత్వం వహిస్తున్నారు. ఆయనకు దర్శకుడిగా ఇది తొలి చిత్రం. ప్రముఖ నిర్మాణ సంస్థ ఎస్-ఎల్‌వి సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సంస్థ నుంచి వస్తున్న పదో చిత్రమిది. ఇషాన్ సక్సేనా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. లవ్, ఫన్, ఎమోషన్స్ కలగలిసిన ఒక అందమైన రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా 'శ్రీ శ్రీ'ని తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే విడుదలైన వర్కింగ్ స్టిల్స్, ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై మంచి బజ్‌ను క్రియేట్ చేశాయి. దుల్కర్, పూజాల మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా ఉందని ప్రశంసలు వస్తున్నాయి